మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె

# కృతి పుస్తకము

## 9 వ తరగతి

## తెలుగు సంయుక్త భాష



# 1. కృతి పత్రిక – వివరణ

'కృతి' అనగా క్రియ, ప్రక్రియ మానసిక ప్రక్రియ మున్నగు అర్థములు గలవు 'ఆంగ్లంలో' కృతిని 'Activity' అంటారు. "An activity means an educational procedure designed to stimulate learning by first hand experience.

'కృతి అనునది నైపుణ్యాలతో కూడినది. ప్రస్తుతమున్న ప్రశ్న పత్రికను 'కృతిపత్రిక అంటారు. ఇందులోవున్న ప్రశ్నలను 'కృతులు' అంటారు. ఈ కృతుల ద్వారా విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను (వినడం, చదవటం, రాయడం, మట్లాడడం) పెంపొందించుకొనును. నైపుణ్యం అనునది మానసిక ప్రక్రియ, శారీరక ప్రక్రియ కాదు.

కృతులు నిజీజావితానికి సంబంధించినవై యుండును. ఇందులో విద్యార్థి సొంత అభిప్రాయానికి ప్రాముఖ్యత నివ్వబడినది. కృతి పత్రిక చాలా ఆకర్షణీయంగా నుండుట వలన విద్యార్థి దానిని చూచుటతోడనే ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని పొంది, తక్కవ శ్రమకులోనగును.

కృతుల ద్వారా విద్యార్థి నైపుణ్యాభివృద్ధి, ఆత్మస్థైర్యము, నిర్ణయాధికారము పెరుగును, అంతేగాక పఠన కౌశల్యం, ఆలోచనా శక్తి పెరుగును.

కృతులను నేర్చుకొనుట వలన విద్యార్థి జవాబులును కంఠస్థం చేయనవసరం లేదు. కృతి పత్రిక యందు ఎందుకు, ఏమి, ఎట్లు, ఎవరికి, ఎక్కడ, మొదలగు ప్రశ్నరూపములు తక్కువగా నుండుట వలన విద్యార్థికి పరీక్షా భయము తొలగిపోవును, తప్పిపోతానన్న భయము, 0 మార్కులు వస్తాయన్న సందేహం తొలగిపోవును:

# 2. కృతి పత్రికలో వచ్చిన మార్పులు

1) ప్రశ్నార్థక పద్ధతికి స్వస్తి
2) వివిధ రకాల కృతులు నేర్చుకొనడం
3) నిజ జీవితానికి దగ్గరగా లేఖన సామర్థ్యం.
4) కృతి పత్రికను ఆకర్షణీయ పద్ధతిలో అందించడం.
5) విద్యార్థి నేర్చుకోవడానికి, ఉపాధ్యాయుడు పరీక్షించడానికి మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించడం.
6) పఠన, లేఖన నైపుణ్యాల మీద ఎక్కువ దృష్టి పెట్టడం.

# 3. వివిధ రకాల కృతులు

- వెబ్, ఫ్లోచార్ట్, మొ॥వాటిని పూర్తిచేయడం.
- ఇచ్చిన అంశాలు ఆధారంగా అడిగిన విషయాన్ని రాయడం.
- స్వీయ స్పందన
- పదబంధాలు, పొడుపుకథలు
- జతపరచుట
- వేరుగా ఉన్న దానిని గుర్తించుట
- తప్పు/ఒప్పులు
- వాక్యాల అమరిక
- పట్టికలను పూర్తి చేయుట
- వ్యతిరేకార్థములు
- అర్థములు, ఖాళీలు పూరించుట
- సరైన సమాధానాన్ని గుర్తించుట మొ॥ రూపములు

# 4. ప్రశ్నపత్రికను మార్పు చేయవలసిన అవశ్యకత

ప్రస్తుతమున్న ప్రశ్నపత్రిక స్థానంలో 'కృతిపత్రిక' రావడం జరుగుతున్నది.

1) ఈ పద్ధతి ద్వారా విద్యార్థి తన ఆలోచనలను స్వేచ్ఛగా ప్రకటించవచ్చును.
2) విద్యార్థి నాల్గు నైపుణ్యాలను పెంపొందించుకొనును.
3) ఈ కృతులను అభ్యసించుట వలన శబ్దసంపద పెరుగును.
4) కృతిపత్రిక అందమైన బొమ్మలతో, పట్టికలతో, అల్లికలతో మొదలగు వాటితో కూడి యుండుట వలన, ఇది చాలా ఆకర్షణీయంగా నుండి విద్యార్థికి ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని కల్గించును.
5) ప్రశ్నలు విద్యార్థికి భయాన్ని కల్గిస్తాయి.
6) ఏమిటి, ఎప్పుడు, ఎలా, ఎందుకు, ఎక్కడ, ఎవరు అనుప్రశ్నార్థక పద్ధతికి తక్కువ పరిధి.
7) మూల్యమాపనం స్థానంలో నిర్మాణాత్మక పద్ధతి.
8) ఉత్తీర్ణులు కావడం/కాకపోవడం మొదలగు పరిస్థితులు/కారణాలు చీకాకు పరుస్తాయి.
9) విద్యార్థులను తెలియని విషయాలు తెలుసుకోవడానికి ప్రోత్సహించుట.
10) పరీక్షలు అనేవి ఉత్సాహంగా పాల్గొనేలా ఉండాలి.
11) నిజజీవితానికి దగ్గరగా పరీక్ష.
12) అధిక ప్రమాణంలో వున్న ఆలోచనా నైపుణ్యాలు.
13) సహజత్వానికి దగ్గరగా పరీక్షలు.
14) '0' మార్కుల గురించి భయాన్ని తొలగించవచ్చు.
15) ఒకరితో ఒకరు చర్చించుకొనే పద్ధతి.
16) పాఠ్యభాగపరిచ్ఛేదాల మీద పరీక్ష.
17) విద్యార్థి కేంద్రబిందువు.
18) పరీక్షలు పరీక్షించడం కోసం కాదు.
19) అనియత పరీక్ష (Informal testing)
20) నేర్చుకోవడం, పరీక్షించడం అన్నవి సులభంగా, శ్రమ లేకుండా వుండడం.

# 5. సందేహాలను తొలగించుట

1) పాఠ్యపుస్తకం/హస్తపుస్తకంలో నున్న కృతులు కాకుండా, అపఠిత గద్యములకు వివిధ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యానికి సంబంధించిన పుస్తకములు చదివి అందులో పిల్లల కృతులకు ఉపయోగపడే ఉదా॥లు గ్రహించి విద్యార్థి సందేహాలను వివిధ రకాల కృతుల ద్వారా తొలగించవచ్చును.
2) కృతిపత్రికలో సందేహాలు వస్తే వాటిని వేర్వేరు రకాల నైపుణ్యాల ద్వారా వివిధ రకాల కృతులతో తొలగించవచ్చును.
3) వివిధ రకాల అల్లికలు (Webs), స్వీయస్పందనలు మొదలగు కృతుల ద్వారా కూడా విద్యార్థి సందేహాలను తొలగించవచ్చును.
4) మరికొన్ని సందేహాలను లేఖన నైపుణ్యాల ద్వారా కూడా తొలగించవచ్చును.

# 6. మార్పు అనంతరం బోధన విధానం

పూర్వం ఉన్న ప్రశ్నపత్రిక స్థానంలో ఇప్పుడు 'కృతిపత్రిక' వచ్చినది. అందువలన ఉపాధ్యాయులు వివిధ రకాల కృతులను విద్యార్థులకు నేర్పి, అభ్యాసం చేయించవలసి వుంటుంది.

ఇందులో విద్యార్థి కేంద్రబిందువు. అందువలన ఉపాధ్యాయులు కేవలం సూచనలిచ్చిన వాటి సహాయంతో విద్యార్థి కృతిపత్రికను పరిష్కరించుకొనును. ఉపాధ్యాయులు ఇందులో విద్యార్థికి పఠనా శక్తిని పెంపొందించవలయును. దానిలో వచ్చిన కృతులను విద్యార్థి తన ఆలోచనా శక్తిచే సాధించుటకు ప్రయత్నించును. కృతులను. ఉపాధ్యాయులు గద్యపద్యములందు, అపఠిత గద్యమునందు ఉపవాచకనందు, లేఖననైపుణ్యంనందు అభ్యాసము చేయించవలసియుండును.

మొదట ఉపాధ్యాయులు ఏదైనా ఒక గద్యభాగాన్ని గ్రహించి, దానిని చదివి వినిపించవలెను. ప్రతి పరిచ్ఛేదమునకున్న స్వతంత్రప్రతిపత్తిని, ప్రాముఖ్యతను తెలియచేయవలెను. పిదప వివిధ కృతులనిచ్చి, విద్యార్థులను జవాబులును తయారుచేయమని అడగవలెను. విద్యార్థులు తమ ఆలోచనాశక్తి నుపయోగించి, తొందరగా ఆకృతులను సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి పరిచ్ఛేదములను మరికొన్నిటిని ఇచ్చి, వాటి క్రింద కృతులనిస్తే విద్యార్థులు వాటిని కూడా సాధించటకు ప్రయత్నించుదురు. ఇలాంటి కృతులన్నింటిని విద్యార్థి తన పఠనాశక్తిచే సాధించుట వలన ఈ పద్ధతి విద్యార్థికి చాలా సులభంగా, ఉత్సాహంగానుండి, ఆహ్లాదాన్ని కల్గించును. ఉపాధ్యాయులు కేవలం సలహాలు, సూచనలద్వారా విద్యార్థిని ఈ పద్ధతి ద్వారా తర్ఫీదు చేయవలెను.

# 7. నమూనా కృతులు
## (Specimen Activities)

### గద్యభాగం

1) కింది గద్యభాగమును చదివి సూచనానుసారం రాయండి:
పుట సంఖ్య 24 మొదటి పేరా 9వ లైను ''హిందువులు చేసుకొనే ముఖ్య పండుగలలో కృష్ణాష్టమి ఒకటి'' నుండి 25వ పుట రెండవ పేరా మొదటి లైను 'దహిహండి' అంటారు''... వరకు.

($A_1$) కింది వాటికి సరియైన సమాధానమును గుర్తించి పూర్తి వాక్యంలో రాయండి : (2)

(i) కృష్ణాష్టమి జరుపుకొనే రోజు ________
(అ) ఆశ్వయుజ అమావాస్య (ఆ) ఆశ్వయుజ శుద్ధపాడ్యమి
(ఇ) శ్రావణ బహుళ అష్టమి (ఈ) బాద్రపద చవితి.

(ii) కృష్ణుడు చంపిన రాక్షసుడు ________
(అ) జరాసంధుడు (ఆ) రావణాసురుడు
(ఇ) నరకాసురుడు (ఈ) హిడింబాసురుడు

(iii) ఉట్లపండుగను మహారాష్ట్రలో ఇలా అంటారు ________
(అ) దహిహండి (ఆ) కృష్ణ జననం
(ఇ) కృష్ణావతారం (ఈ) కృష్ణలీల

(iv) కృష్ణుడు ________ వంశమునకు చెందినవాడు.
(అ) రఘువంశము (ఆ) యదువంశము
(ఇ) ఇనవంశము (ఈ) మౌర్యవంశము

($A_2$) కింది వాక్యాలు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయండి : (2)

(i) కృష్ణుడు యశోదా నందుల ఇంట పెరిగాడు [ ]

(ii) కృష్ణుని జన్మదినాన్ని ప్రజలు పర్వదినంగా జరుపుకుంటున్నారు [ ]

($A_3$) కింది పదాలకు సరైన అర్థాలు రాయండి : (2)

(i) కాల కృత్యాలు = ________ (ii) రంగవల్లులు = ________

## పద్యభాగం

2) కింది పద్యభాగమును చదివి సూచనానుసారం రాయండి:

పుట సంఖ్య 83 '1 నుండి 4 పద్యములు'

($A_1$) కింది ఖాళీలను సరైన పదములతో పూరించి పూర్తి వాక్యములలో రాయండి : (2)

(i) ఎండ వేడి ముదరగా
ఎండె వారి ________

(ii) చేదచేసి నీరు తోడి
చెలుల ________ తీర్చె

(iii) ________ ఉంటే ఊళ్ళేలొచ్చు!

(iv) నీరు తాగ ________ కడకు
వారు వచ్చి చేరిరి.

($A_2$) కింది పదాలను మీ సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి : (2)

(i) కలయ చూచు

________

(ii) మెదడుకు పదునుపెట్టు

________

($A_3$) కింది పదాలకు వ్యతిరేకార్థములు రాయండి : (2)

(i) ఉపాయము x ________ (ii) పిల్లలు x ________

## వ్యాకరణము

3) కింద గీతలు గీయబడిన పదములు ఏ భాషాభాగములకు చెందినవో గుర్తించి రాయండి: (1)

ఉదా|| <u>మేము</u> ఆహారాన్ని నోటికి అందించం

మేము = సర్వనామము

<u>ముంబయి</u> నగరంలో కష్ణాష్టమినాడు ఉట్టి కొట్టడం ఒక ప్రత్యేకత

ముంబయి – నామవాచకము

(i) పరమానందయ్య గారు గొప్పపండితులు.

(ii) ఆయనే ఉత్తమ సేవకుడు

(iii) ఆమె తల్లిదండ్రులు ఎంతో విలపించారు

(iv) అతడు భోజనం అంతా ఆమెకు ఇచ్చేశాడు

(v) సరోజినీనాయుడు మహిళల హక్కుల కోసం పోరాడింది.

## వాక్యాంగములు

వాక్యాంగములనగా వాక్యమునకు అంగములు అవి కర్త, కర్మ, క్రియలు.

4) కింద గీతలు గీయబడిన పదములు ఏ వాక్యాంగములకు చెందినవో గుర్తించి రాయండి: (ఏవేని రెండింటికి) (2)

ఉదా॥ ఆ దంపతులు గ్రామస్థులను ఆశీర్వదించారు
దంపతులు – కర్త; గ్రామస్థులు – కర్మ; ఆశీర్వదించారు – క్రియ

(i) ఊరి పెద్దలు గురువులందరిని సన్మానించారు

(ii) రక్షక భటులు ప్రజలను కాపాడుతున్నారు

(iii) వైద్యుడు రోగులకు మందులు ఇస్తాడు

## కాలములు

భూత, వర్తమాన, భవిష్యత్కాలములు.

5) కింద నీయబడిన వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయండి : (ఏవేని రెండింటికి) (2)

ఉదా॥ మరచెంబు కింద పడింది.
భూతకాలము

(i) పరమానందయ్యగారు నిద్రనుండి మేల్కొన్నారు.

(ii) గురువుగారు శిష్యులతో ప్రయాణం సాగిస్తున్నారు.

(iii) వారు శుచిశుభ్రతలను పాటించుచున్నారు

(iv) వారు శ్రద్ధగా చదవిరి

(v) జబ్బు చేస్తే వైద్యులు చికిత్స చేస్తారు.

## లింగములు

2 రకములు : (i) పుంలింగము (ii) స్త్రీలింగము

ఉదా॥ అతడు తన భోజనం అంతా ఆమెకు ఇచ్చివేశాడు

అతడు – పుంలింగము; ఆమె – స్త్రీలింగము

6) కింద గీతలు గీయబడిన పదములు ఏ లింగమునకు చెందినవో గుర్తించి రాయండి. (1)

(i) బాలుడు ఆ వృద్ధురాలిని చూస్తుదేవాడు. ______

(ii) సరోజినీదేవి బెంగాలీ కుంటుబానికి చెందినవారు. ______

(iii) తండ్రి ఆమె కవితారచనలను ప్రోత్సహించారు. ______

## వచనములు

2 రకములు : (i) ఏకవచనము (ii) బహువచనము

ఉదా॥ చెట్టు మనకు పాఠాన్ని చెపుతుంది

పాఠాన్ని – ఏకవచనము

చెట్టు కాయలు, పండ్లు ఇస్తుంది

పండ్లు – బహువచనము

7) కింది వాక్యాలలో గీతలు గీయబడిన పదములు ఏ వచనమునకు చెందినవో గుర్తించి రాయండి: (1)

(i) వారు శ్రద్ధగా చదివిరి. ______

(i) నేను గురువుగారిని సన్మానించాను. ______

(i) ఆమె తల్లిదండ్రులు ఎంతో విలపించారు. ______

(i) బాలుడు కలలు కంటూ నిద్రించాడు. ______

(i) ఆయనే ఉత్తమ సేవకుడు. ______

## లేఖననైపుణ్యం

**8) లేఖలు :** (అనధికార మరియు అధికార లేఖలు) (4)

(i) మీ పాఠశాలలో జరిగే జాతీయ పండుగలలో ఒక దానిని గురించి మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

నీకు నచ్చిన పుస్తకాలు పంపించవలసినదిగా కోరుతూ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ అధిపతి, ఏలూరు రోడ్డు, విజయవాడ వారికి లేఖ రాయండి.

(ii) నీవు చేసిన విజ్ఞాన యాత్ర గురించి తండ్రికి లేఖ రాయండి.

**(లేదా)**

బస్సు సదుపాయం కల్పించమని కోరుతూ జనరల్ మేనేజర్, ఆర్.టి.సి. ఆఫీసు, కళ్యాణ్ వారికి లేఖ రాయండి.

(iii) ఆటపోటీలలో నీకు ప్రథమ బహుమతి లభించిన విషయాన్ని తెలియజేస్తూ, స్నేహితునకు లేఖ రాయండి.

**(లేదా)**

మీ సోదరి వివాహమునకు వారం రోజులు సెలవు కోరుచూ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు లేఖ రాయండి.

**9) అంశాల ఆధారంగా కథలు :** (4)

(i) కొంగ నక్కను విందుకు పిలుచుట ________ పొడవాటి కూజాలో ఘుమఘుమలాడే పులుసును పెట్టుట ________ నక్క తినలేక కూజా చుట్టూ తిరుగుట ________ నక్క తినలేక పోయినందుకు చింతించుచున్నట్లు నటించుచు కొంగ పొడవాటి ముక్కుతో తినుట.

నీతి = ____________________

(ii) రైతు ________ నాలుగు ఎద్దులు ________ జట్టుగా ఉండుట ________ అడవికి వెళ్ళుట ________ గడ్డి మేసి వచ్చుట ________ కొన్ని దినములు గడచుట ________ ఒకనాడు పులి వాటిని చూచుట ________ చంపబోవుట ________ అవి పులిని తరుముట ________ కొన్నాళ్ళ తరువాత ________ ఎద్దులు విడిపోవుట ________ వేరు వేరు పొలాలలో మేయసాగుట ________ పులి గమనించుట ________ ఒక్కొక్క దానిని సులువుగా చంపి తినుట.

నీతి = ____________________

(iii) కలుగులో ఎలుక ________ నీటిలో కప్ప ________ కళ్ళకు తాడు ________ స్నేహబంధం ________ ఆకాశంలో గద్ద ________ పరుగెట్టడం ________ కాళ్ళకు బంధాలు ________ గద్ద తన్నుకుపోవడం ________ తొందరపాటు తగదు.

నీతి = ____________________

**10) సంభాషణలు:** (4)

కింద అంశాల ఆధారంగా విద్యార్థికి, ప్రిన్సిపల్‌కు మధ్య జరుగు సంభాషణ రాయండి.

| | |
|---|---|
| ఎన్.సి.సి.లో ప్రవేశం | కవాతు |
| ఆత్మ విశ్వాసం | ధన్యవాదాలు |

విద్యార్థిని : నమస్తే సర్.

ప్రిన్సిపల్ : నమస్తే. చెప్పమ్మా స్నేహ! ఏం కావాలి?

విద్యార్థిని : బోనఫైడ్ సర్టిఫికెట్ మంజూరు కొరకు వచ్చాను సర్!

పిన్సిపల్ : ఏం పని కొరకమ్మా?

విద్యార్థిని : ఎన్.సి.సి.లో చేరడానికి సర్! మన పాఠశాల విద్యార్థిని అని నిరూపణ కొరకు సర్.

ప్రిన్సిపల్ : ఎన్.సి.సి.లో చేరాలని ఎందుకనుకుంటున్నావు?

విద్యార్థిని : కవాతు, గుర్రపుస్వారి నా కిష్టం సర్.

ప్రిన్సిపల్ : అవునా!

విద్యార్థిని : అవును సర్.

ప్రిన్సిపల్ : మధ్యాహ్న భోజన సమయంలో వచ్చి సర్టిఫికెట్ తీసుకోమ్మా.

విద్యార్థిని : అట్లాగే సర్. ధన్యవాదాలు.

**మాదిరి సంభాషణలు :**

i) కింది అంశాల ఆధారంగా విద్యార్థి, వైద్యునితో జరిపిన సంభాషణ రాయండి.

- కబడ్డీ ఆడడం
- దెబ్బ తగలడం
- నొప్పి
- ఫస్ట్ ఎయిడ్
- మందులు
- కాపడం
- పథ్యం

ii) ఆదాయ పత్రం జారీ కొరకు విజ్ఞాపన చేయదానికి వెళ్ళినపుడు అధికారితో జరిపిన సంభాషణను కింది అంశాల ఆధారంగా రాయండి.

- ఆదాయ పత్రం
- దరఖాస్తు
- జతపరుచు పత్రాలు
- ఉపకార వేతనం

**11. స్వానుభవమును గూర్చి 30-40 పదాలలో రాయుట:** **(4)**

i) కింది అంశాలు ఆధారంగా నీవు చేసిన రైలు ప్రయాణమును గూర్చి నీ స్వానుభవమును రాయుము:

- వెళ్ళిన ప్రదేశము
- చూచిన వివిధ రకాల దృశ్యాలు
- దాని వలన నీకు కలిగిన ఆహ్లాదము
- ప్రయాణమునందు నీకు కలిగిన స్వానుభవము

ii) కింది అంశాల ఆధారంగా నీవు చూచిన వైజ్ఞానిక ప్రదర్శనను గూర్చి నీ స్వానుభవమును రాయుము.

- చూచిన వైజ్ఞానిక ప్రదర్శన
- తరగతి పిల్లలతో కలిసి సందర్శించుట
- ప్రదర్శన వలన కలుగు లాభములు
- ప్రదర్శన ద్వారా నీకు కలిగిన స్వానుభవము

iii) యోగాసనములను గురించి నీకు కలిగిన స్వానుభవమును కింది అంశాల ఆధారంగా రాయుము.




**(లేదా)**

**ఇచ్చిన విషయమును 30-40 పదాలలో వర్ణించి రాయుట :** **(4)**

i) నీవు చూచిన భూకంపమును 30-40 పదాలలో కింది అంశాల ఆధారంగా వర్ణించి రాయుము.

- భూకంపము నిర్వచనము
- ఎప్పుడు, ఎక్కడ, ఎలా వచ్చినది?
- దాని వలన కలుగు నష్టములు
- నివారణోపాయములు

ii) నీవు చూచిన జాతరను 30-40 పదాలలో వర్ణించి రాయుము.




iii) నీకు నచ్చిన టి.వి. కార్యక్రమమును గూర్చి 30-40 పదాలలో వర్ణించి రాయుము.

- టి.వి.లో నీవు చూస్తున్న వివిధ రకాల కార్యక్రమములు
- అందులో నీకు నచ్చిన కార్యక్రమము
- నచ్చుటకు కారణములు
- ముగింపు

# TELUGU
# (COMPOSITE LANGUAGE) (N) Std. IX
# నమూనా కృతిపత్రిక (Specimen Activity sheet)

**Time : 2 hours** **Max. Marks. 40**

## (విభాగము I : గద్యపఠనము, శబ్దసంపద మరియు వ్యాకరణము)

1(A) క్రింది గద్యభాగమును చదివి సూచించిన విధముగా కృత్యములు పూర్తి చేయండి:

పరమానందయ్యగారు గొప్ప పండితులు. సహనానికి, శాంతానికి మరోపేరు. ఆయనకు పన్నెండు మంది శిష్యులు. వారు పరమ అమాయకులు. వాళ్ళు చేసే పనులు నవ్వు తెప్పిస్తాయి. ఒకోసారి కోపాన్ని కూడా తెప్పిస్తాయి. వారేం చేసినా పరమానందయ్యగారు సహించి వారిని పుత్రవాత్సల్యంతో సరిదిద్దేవారు.

ఒకసారి ఒక గ్రామం నుంచి పరమానందయ్యగారికి ఆహ్వానం వచ్చింది. భార్య సుందరమ్మతో ఒంటెద్దు బండిలో బయలుదేరారు. పన్నెండు మంది శిష్యులు బండి వెనుక నడిచి వెళుతున్నారు. కొంత దూరం వెళ్ళిన తరువాత గురువుగారు శిష్యులను పిలిచి ''బండిలో నుంచి ఏమైనా సామానులు కింద పడుతుంటాయి. జాగ్రత్తగా చూస్తుండండి! కాస్త మేం నడుంవాల్చుతాం'' అని నిద్రపోయారు.

శిష్యులు ''చిత్తం అలాగే చూస్తాం'' అన్నారు. బండి కొంత దూరం వెళ్ళింది. బండి కుదుపునకు నెమ్మది నెమ్మదిగా జరిగి మరచెంబు కింద పడింది. శిష్యులు అది కింద బడటం చూశారు. గురువుగారు జాగ్రత్తగా చూడమని చెప్పారు గాని మనల్ని తీయమని చెప్పలేదు కదా! కనుక దానిని ముట్టడం తప్పు అని నిర్ణయించుకున్నారు. బండి వెనుక పోతూ చెంబు కనబడినంతవరకు చూచారు.

($A_1$) క్రింది వాక్యాలకు సరియైన సమాధానాన్ని గుర్తించి పూర్తి వాక్యంలో రాయండి: (2)

(i) పరమానందయ్యగారి శిష్యులు ________________

(అ) ఎనమండుగురు (ఆ) నలుగురు

(ఇ) పన్నెండుమంది (ఈ) ఐదుగురు

(ii) బండిలో నుండి కింద పడినది ________________

(అ) ధనం (ఆ) పేడ

(ఇ) ధాన్యం (ఈ) మరచెంబు

(iii) పరమానందయ్యగారి భార్య ________________

(అ) తాయారమ్మ (ఆ) సుందరమ్మ

(ఇ) బంగారమ్మ (ఈ) నాంచారమ్మ

(iv) పరమానందయ్యగారు సహనానికి, ________________ మారుపేరు.

(అ) కోపానికి (ఆ) శాంతానికి

(ఇ) గంభీరానికి (ఈ) రౌద్రానికి

(A$_2$) కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరి. (2)

(i) "కాస్త మేం నడుంవాల్చుతాం"

(ii) "చిత్తం అలాగే చూస్తాం"

(A$_3$) (i) కింద గీతగీయబడిన పదము ఏ లింగమునకు చెందినదో గుర్తించి రాయండి: (1)

ఆయనకు పన్నెండుమంది శిష్యులు

ఆయన = ☐

(ii) కింద గీత గీయబడిన పదము ఏ వచనమునకు చెందినదో గుర్తించి రాయండి : (1)

శిష్యులు అది కింద బడటం చూశారు.

శిష్యులు = ☐

(B) కింది గద్యభాగమును జాగ్రత్తగా చదివి, సూచించిన విధముగా కృత్యములు పూర్తి చేయండి.

సరోజినీదేవి బెంగాలీ కుటుంబానికి చెందినవారు. ఈమె ఫిబ్రవరి 13, 1879వ సంత్సరంలో హైదరాబాద్ నందు జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ, తల్లి వరద సుందరీదేవి. అఘోరనాథ్‌గారు గొప్ప పండితుడు, విద్యావేత్త ఆయన హైదరాబాద్‌లో ఉపాధ్యాయునిగా పని చేశారు. ఆయన చిన్నతనం నుండే సరోజినీదేవికి దేశభక్తిని ప్రబోధించారు.

సరోజినీదేవి చిన్నతనం నుండే కవితా రచనలపై ఆసక్తిని చూపేది. తండ్రి ఆమె కవితా రచనలను ప్రోత్సహించారు. 13 సంవత్సరాలకే 1300 పంక్తుల కవితను రాసింది. ఆమె కవితలను నిజాం నవాబు మెచ్చుకున్నారు. విదేశాలలో చదువుకొనుటకు ఉపకారవేతనం కూడా మంజూరు చేశారు.

హైదరాబాద్ నివాసియైన డాక్టరు ముత్యాలరాజు గోవిందరాజులు నాయుడుగారితో 1898వ సంత్సరంలో సరోజినీదేవి వివాహం జరిగింది. ఆనాటి నుండి ఆమె పేరు సరోజినీ నాయుడుగా మారింది. ఆ వివాహంతో ఆమె తెలుగింటి కోడలైంది.

(B$_1$) క్రింది వాక్యాలను సరైన క్రమంలో అమర్చి రాయండి. (2)

(i) ఆమె కవితలను నిజాం నవాబు మెచ్చుకున్నారు. ☐

(ii) సరోజినీదేవి చిన్నతనం నుండే కవితారచనలపై ఆసక్తిని చూపేది. ☐

(iii) సరోజినీదేవి బెంగాలీ కుటుంబానికి చెందినవారు. ☐

(iv) ఆమె తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ, తల్లి వరద సుందరీదేవి. ☐

(B$_2$) కింది పదాలకు లింగమును మార్చి రాయండి. (2)

(i) ఈమె – ☐ (ii) పండితులు – ☐

(iii) రాజు – ☐ (iv) కోడలు – ☐

(B$_3$) 'సరోజినీదేవి కవయిత్రి' – మీ అభిప్రాయం రాయండి. (2)

## (విభాగము II : పద్యపఠనము మరియు శబ్దసంపద)

2(A) దిగువ నీయబడిన పద్యములను చదివి, సూచించిన విధముగా కృత్యములు పూర్తి చేయండి.

పొదుపు చెయ్యండి! దుబారా
అదుపు చెయ్యండీ!
భావి పౌరులగు బాలలు భారత
భాగ్యము పెంపొందించండి.

చిల్లర తిండ్లను తిన్నారంటే
చెడుతుందండీ! మీ ఒళ్ళు
టీవీలు తెగ చూశారంటే
చెడుతాయండీ మీ కళ్ళు!!

పిసరుపిసరుగా నూకలు తీసుకు
వెళ్ళే చీమల చూడండీ!
బొట్టు బొట్టుగా తేనెటీగ లెటు
పట్టు పెట్టునో చూడండీ!

($A_1$) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి: (2)

(i) టీవీలు తెగచూశారంటే
చెడుతాయండి మీ ________________

(ii) పొదుపు చెయ్యండి! ________________
అదుపు చెయ్యండి!

($A_2$) కింది పదాలకు అర్థాలను రాయండి. (2)

(i) పిసరుపిసరుగా = [ ]

(ii) అదుపు చేయు = [ ]

($A_3$) కింది పదాలకు వచనము మార్చి రాయండి (1)

(i) తిండ్లు = ________________

(ii) తేనెటీగ = ________________

(B) దిగువ నీయబడిన పద్యములను చదివి, సూచించిన విధముగా కృత్యములు పూర్తి చేయండి.

వెలుగు రాకముందె వేగ నిదురలెమ్ము
ప్రొద్దు బొడవ నిదురబోవరాదు
సోమరితనమేల శుచిశుభ్రముల యందు
తెలిసి నడుచుకొమ్ము తెలుగు బిడ్డ!

శ్రద్ధలేని యెడల చదువుసాములు రావు
శ్రద్ధయున్న రాని చదువులేదు
శ్రద్ధ కలిగెనేని చంద్రమండల యాత్ర
సులభ సాధ్యమెయగు తెలుగు బిడ్డ!

గడచిపోయినట్టి క్షణము తిరిగిరాదు
కాలమూరకెపుడు గడపబోకు
దీపమున్న యపుడె దిద్దుకోవలె నిల్లు
విలువ దెలిసి చదువు తెలుగు బిడ్డ!

($B_1$) కింది ఖాళీలను కుండలీకరణములోని పదములతో పూరించి రాయండి: (2)
(చదువుసాములు, వెలుగు, శుచిశుభ్రము, క్షణము)

(i) సోమరితనమేల ________________ లయందు.

(ii) గడచిపోయినట్టి ________________ తిరిగిరాదు

(iii) శ్రద్ధలేని యెడల ________________ రావు

(iv) ________________ రాకముందె వేగ నిదురలెమ్ము.

($B_2$) కింది పదములను మీ సొంత వాక్యములందు ప్రయోగించి రాయండి. (2)

(i) శుచి శుభ్రములు = ________________

(ii) దిద్దుకోవలెను = ________________

($B_3$) కింది 'క' వర్గమునకు చెందిన పదములకు 'చ' వర్గము నందలి అర్థములతో జతపరచండి : (1)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (i) ప్రొద్దుపొడవ | [ ] | (అ) తేలికగా చేయగలిగినది |
| (ii) సులభసాధ్యము | [ ] | (ఆ) వ్యర్థముగా |
| | | (అ) సూర్యుడు ఉదయించగా |

## (విభాగము III : వ్యాకరణము)

3(A) దిగువనీయబడిన వాక్యములలో గీతలు గీయబడిన పదములు ఏ భాషాభాగములకు చెందినవో గుర్తించి రాయండి (2)

(i) ఆమె ప్రసంగాలు ప్రజలకు బాగా నచ్చాయి.

ఆమె – [ ]

(ii) కృష్ణుడు యదువంశమునకు చెందినవాడు

కృష్ణుడు – [ ]

(B) కింది వాక్యంలో గీతలు గీయబడిన పదములు ఏ వాక్యాంగములకు చెందినవో గుర్తించి రాయండి : (2)

(i) గురువుగారు శిష్యులను పిలిచారు.

గురువుగారు = ________________

పిలిచారు = ________________

(C) దిగువ నీయబడిన వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయండి : (2)

(i) శ్రావణ బహుళ అష్టమినాడు కృష్ణుడు జన్మించాడు = [ ]

(ii) బాలుడు బడికి వెళ్ళుచున్నాడు = [ ]

## (విభాగము IV : లేఖననైపుణ్యము)

4(A) దిగువ నీయబడిన ప్రధానాంశం ఆధారంగా లేఖ రాయండి: (4)

దొంగతనాలు ఎక్కువగా జరుగుట వలన నష్టములు ఎక్కువగా కలుగుతున్నాయి.

($A_1$) మీ ప్రాంతంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుట వలన తీసుకోవలసిన జాగ్రత్తల సూచిస్తూ స్నేహితునికి లేఖ రాయండి.

(లేదా)

($A_2$) మీ ప్రాంతంలో జరుగు దొంగతనాలను పోలీసు అధికారికి తెలియజేస్తూ తగు చర్యలు తీసుకోవలసినదిగా విజ్ఞప్తిచేయండి

(B) కింది $B_1$ లేదా $B_2$ లలో ఒక దానికి జవాబు రాయండి: (4)

($B_1$) దిగువ నీయబడిన అంశాల ఆధారంగా కథను రాసి నీతిని తెల్పండి :

ఎగురు తున్న ఈగ ________ పట్టుపై సాలీడు ________ ఈగను ఆహ్వానించడం ________ ఈగ తిరస్కరించడం ________ సాలీడు ఈగను పొగడటం ________ ఈగ లొంగి పోవడం ________ సాలె పట్టుపై వాలడం ________ సాలీడు తినేయడం ________ పొగడ్తలకు పొంగ రాదు.

(లేదా)

($B_2$) పాఠశాలలో ప్రథముడిగా ఉత్తీర్ణుడైన విద్యార్థితో కింది అంశాల ఆధారంగా సంభాషించండి.

– తల్లిదండ్రుల పాత్ర
– అత్యుత్తమ అభ్యాసము (ఎక్స్‌ట్రా కోచింగ్)
– ఉపాధ్యాయుల పాత్ర
– ప్రణాళిక

(C) కింది $C_1$ లేదా $C_2$ లలో ఒక దానికి జవాబు రాయండి: (4)

(C$_1$) నీవు చూచిన చారిత్రక ప్రదేశమును గూర్చి నీ అనుభవమును కింది అంశాల ఆధారంగా రాయుము.

- చూచిన చారిత్రక ప్రదేశము.
- వివిధ చారిత్రక ప్రదేశములు.
- అచ్చట చారిత్రక విశేషములు.
- నీకు కలిగిన అనుభవము.

**(లేదా)**

(C$_2$) నీకు నచ్చిన పండుగను గూర్చి కింది అంశాల ఆధారంగా వివరించి రాయండి.




# TELUGU

# (COMPOSITE LANGUAGE) (N) Std. IX

# నమూనా ఉత్తర పత్రిక & మార్కింగ్ స్కీమ్

# (Specimen Answer sheet & Marking Scheme)

**Time : 2 hours** **Max. Marks. 40**

## విభాగము I : గద్యభాగము

1(A$_1$)వాక్యాలకు సరియైన సమాధానాన్ని ఎంచుకొని పూర్తి వాక్యంలో రాయవలెను : 4 x ½ = 2 మార్కులు

(i) పరమానందయ్యగారి శిష్యులు పన్నెండు మంది

(ii) బండిలో నుండి కింద పడినది మరచెంబు

(iii) పరమానందయ్యగారి భార్య సుందరమ్మ

(iv) పరమానందయ్యగారి సహనానికి, శాంతానికి మారుపేరు.

($A_2$) వాక్యాలకు సరియైన సమాధానాన్ని ఎంచుకొని పూర్తి వాక్యంలో రాయవలెను : 2 x 1 = 2 మార్కులు

(i) పరమానందయ్య శిష్యులతో పలికెను.

(ii) శిష్యులు పరమానందయ్యగారితో పలికిరి.

($A_3$) (i) గీతగీయబడిన పదము ఏ లింగమునకు చెందినదో గుర్తించి రాయవలెను 1 x 1 = 1 మార్కు

ఆయన – పుంలింగము

(ii) గీతగీయబడిన పదము ఏ వచనమునకు చెందినదో గుర్తించి రాయవలెను. 1 x 1 = 1 మార్కు

శిష్యులు – బహువచనము

1($B_1$) వాక్యాలను సరియైన క్రమంలో అమర్చి రాయుట: 4 x ½ = 2 మార్కులు

(i) సరోజినీదేవి బెంగాలీ కుటుంబానికి చెందినవారు.

(ii) ఆమె తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ, తల్లి వరద సుందరీదేవి.

(iii) సరోజినీదేవి చిన్నతనం నుండే కవితారచనలపై ఆసక్తిని చూపేది.

(iv) ఆమె కవితలను నిజాం నవాబు మెచ్చుకున్నారు.

($B_2$) కింది పదాలకు లింగమును మార్చి రాయండి. 4 x ½ = 2 మార్కులు

(i) ఈమె – ఇతడు (ii) పండితులు – పండితురాండ్రు

(iii) రాజు – రాణి (iv) కోడలు – కొడుకు

($B_3$) 'సరోజినీదేవి కవయిత్రి' – అని చెప్పడంలో విద్యార్థి సొంత అభిప్రాయాన్ని రాయవలెను : 1 x 2 = 2 మార్కులు

## విభాగము II : పద్యభాగము

2($A_1$) ఖాళీలను సరియైన పదాలతో పూరించవలెను : 2 x 1 = 2 మార్కులు

(i) కళ్ళు (ii) దుబారా.

($A_2$) ఇచ్చిన పదాలకు విద్యార్థి సరియైన అర్థములను రాయవలెను : 2 x 1 = 2 మార్కులు

(i) కొంచెంకొంచెంగా (ii) స్వాధీనము చేసికొను.

($A_3$) ఇచ్చిన పదాలకు వచనము మార్చి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) తిండి (ii) తేనెటీగలు

2($B_1$) ఖాళీలను సరియైన పదములతో పూరించి రాయవలెను 4 x ½ = 2 మార్కులు

(i) శుచిశుభ్రము (ii) క్షణము (iii) చదువుసాములు (iv) వెలుగు

($B_2$) ఇచ్చిన రెండు పదములను విద్యార్థి తన సొంత వాక్యములందు ప్రయోగించి రాయవలెను : 2 x 1 = 2 మార్కులు

($B_3$) జతపరచవలెను: 2 x ½ = 1 మార్కు

(i) ప్రొద్దు పొడవ – సూర్యుడు ఉదయించగా

(ii) సులభసాధ్యము – తేలికగా చేయగలిగినది.

## విభాగము III : వ్యాకరణము

3(A) గీతలు గీయబడిన పదాలు ఏ భాషా భాగములకు చెందినవో గుర్తించి రాయవలెను : 2 x 1 = 2 మార్కులు

(i) ఆమె – సర్వనామము (ii) కృష్ణుడు – నామవాచకము

(B) గీతలు గీయబడిన పదాలు ఏ వాక్యాంగములకు చెందినవో గుర్తించి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) గురువుగారు – కర్త (ii) పిలిచారు – క్రియ

(C) ఇచ్చిన వాక్యములు ఏ కాలమునకు చెందినవో గుర్తించి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(i) భూతకాలము (ii) వర్తమానకాలము.

## విభాగము IV : లేఖననైపుణ్యము

4(A) $A_1$ లేదా $A_2$లలో ఒక దానికి జవాబు రాయవలెను. 1 x 4 = 4 మార్కులు

($A_1$) దొంగతనాలు ఎక్కువగా జరుగట వలన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి స్నేహితునికి లేఖ రాయవలెను

**(లేదా)**

($A_2$) మీ ప్రాంతంలో జరుగు దొంగతనాలను తెలియజేస్తూ, తగు చర్యలు తీసుకోవలసినదిగా పోలీసు అధికారికి లేఖ రాయవలెను.

(i) 2 చిరునామాలకు 2 మార్కులు

(ii) ప్రారంభ, ముగింపులకు 1 మార్కు

(iii) విషయమునకు 1 మార్కు

మొత్తము 4 మార్కులు

(B) $B_1$ లేదా $B_2$లలో ఒక దానికి జవాబు రాయవలెను: 1 x 4 = 4 మార్కులు

($B_1$) అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పవలయును

కథకు – 3 మార్కులు

నీతికి – 1 మార్కు

మొత్తము – 4 మార్కులు

**(లేదా)**

($B_2$) పాఠశాలలో ప్రథముడిగా ఉత్తీర్ణుడైన విద్యార్థితో అంశాల ఆధారంగా సంభాషించవలెను.
ఒక్కొక్క పాయింట్‌కు ఒక్కొక్క మార్కు
మొత్తము 4 x 1 = 4 మార్కులు

(C) $C_1$ లేదా $C_2$లలో ఒక దానికి జవాబు రాయవలెను: 1 x 4 = 4 మార్కులు

($C_1$) చూచిన చారిత్రక ప్రదేశమునుగూర్చి విద్యార్థి తన అనుభవమును అంశాల ఆధారంగా రాయవలెను
ఒక్కొక్క పాయింట్‌కు ఒక్కొక్క మార్కు ఇవ్వవచ్చును
మొత్తము 4 x 1 = 4 మార్కులు

(లేదా)

($C_2$) నచ్చిన పండుగను వివరిస్తూ ఇచ్చిన అంశాల ఆధారంగా రాయవలెను.
ఒక్కొక్క పాయింట్‌కు ఒక్కొక్క మార్కు ఇవ్వవచ్చును.
మొత్తము 4 x 1 = 4 మార్కులు

# Std. IX
# TELUGU (COMPOSITE LANGUAGE) (N)
# BLUE PRINT

**Unit wise Marks division**

| Type | Without Option | With Option |
|---|---|---|
| Prose | 12 | 12 |
| Poetry | 10 | 10 |
| Grammar | 06 | 06 |
| Writing Skill | 12 | 24 |
| Total | 40 | 52 |

**Marks wise Blue Print**

| Type | Without Option | With Option |
|---|---|---|
| Short Answers | 06 | 06 |
| Long Answers | 12 | 24 |
| Objective | 22 | 22 |
| Total | 40 | 52 |

**Activitywise Marks**

| Activity no. | Without Option | With Option |
|---|---|---|
| 1 | 12 | 12 |
| 2 | 10 | 10 |
| 3 | 06 | 06 |
| 4 | 12 | 24 |
| Total | 40 | 52 |

**Objectivewise Marks**

| Objective | Marks |
|---|---|
| Knowledge | 11 |
| Understanding | 08 |
| Application | 09 |
| Skill | 12 |
| Total | 40 |

# నమూన కృతిపత్రిక (క్లుప్తముగా)
# తెలుగు (సంయుక్త భాష) (N)

**తరగతి : 9** | **గరిష్ఠ మార్కులు : 40**
**కాలము : 2 గం|| లు**

## విభాగము I : గద్యభాగము

1 (A) పఠితగద్యము (70 నుండి 80 పదముల వరకు) — 6 మార్కులు

(B) పఠితగద్యము (70 నుండి 80 పదముల వరకు) — 6 మార్కులు

## విభాగము II : పద్యభాగము

2 (A) పఠితపద్య ఖండిక (3 లేదా 4 పద్యములు) — 5 మార్కులు

(B) పఠితపద్య ఖండిక (3 లేదా 4 పద్యములు) — 5 మార్కులు

## విభాగము III : వ్యాకరణము

3 (A) భాషాభాగములు గుర్తించడం — 2 మార్కులు

(B) వాక్యాంగములు గుర్తించడం — 2 మార్కులు

(C) కాలములు/లింగములు/వచనములు గుర్తించడం — 2 మార్కులు

## విభాగము IV : లేఖననైపుణ్యం

4 (A) $A_1, A_2$లలో ఒక దానికి జవాబు రాయవలెను — 4 మార్కులు

($A_1$) అనధికార లేఖను రాయవలెను

**(లేదా)**

($A_2$) అధికార లేఖను రాయవలెను

(B) $B_1, B_2$లలో ఒక దానికి జవాబు రాయవలెను — 4 మార్కులు

($B_1$) అంశాల ఆధారంగా కథను రాయవలెను

**(లేదా)**

($B_2$) అంశాల ఆధారంగా సంభాషణను రాయవలెను.

(C) $C_1, C_2$లలో ఒక దానికి జవాబు రాయవలెను. — 4 మార్కులు

($C_1$) అంశాల ఆధారంగా స్వానుభావమును రాయవలెను.

**(లేదా)**

($C_2$) ఇచ్చిన విషయమును వర్ణించి రాయవలెను